

ప్రత్యేక లోక్ అదాలత్‌లో 24 కేసుల పరిష్కారం

జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో 24 కేసులు పరిష్కరించారు. -8లో..



అన్నమయ్య వర్ధంతి ఉత్సవాలు ప్రారంభం

పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల 520 వర్ధంతి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. -8లో..

గరిష్టం/కనిష్టం
33.1/23.1

వాతావరణం

జిల్లాలో శనివారం 23.1 - 33.1 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.7 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
-కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

‘అగ్నివీర్’కు దరఖాస్తులు

కడప స్పోర్ట్స్: భారతీయ వాయుసేన, అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ ఎంపికల కోసం ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టెప్ సీఈఓ సి.సాయిగ్రేస్ తెలిపారు. ఈనెల 17 నుంచి 31వ తేదీ వరకు అగ్నిపథ్ వాయు.సీడీఏసీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2002 డిసెంబర్, 26 నుంచి 2006 జూన్, 26 మధ్య జన్మించిన అవివాహిత యువత.. ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

రేపు సర్పంచుల సమావేశం

కడప సెవెన్‌రోడ్స్ : రాష్ట్ర సర్పంచులసంఘం, పంచాయతీరాజ్ చాంబర్ ముఖ్య నాయకుల సమావేశం ఈనెల 20వ తేదీ కడపలోని శ్రీనివాస రెసిడెన్సీలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జరుగుతుందని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్ చాంబర్ జాతీయ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి ముత్యాలరావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. రాయలసీమ జిల్లాలకు చెందిన నాయకులతో చర్చించి బాధ్యతలను అప్పగిస్తారన్నారు. సమావేశానికి హాజరు కావాలని సర్పంచుల సంఘం నాయకులను కోరారు.

రామయ్య బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో రాజీపడొద్దు



అధికారులతో మాట్లాడుతున్న వీరబ్రహ్మం

ఒంటిమిట్ట(సిద్దవటం): ఒంటిమిట్ట కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులను టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఆదేశించారు. ఇక్కడ జరుగుతున్న పనులను శనివారం సంబంధిత అధికారులతో కలిసి టీటీడీ జేఈవో పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణ వేదిక ప్రాంగణాన్ని సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. కల్యాణం రోజున భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ, తలంబ్రాలు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈఓ నాగేశ్వరరావు, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముక్‌కుమార్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి పాల్గొన్నారు.

705 మంది గైర్హాజరు

కడప ఎడ్యుకేషన్: ఉమ్మడివైఎస్సార్ జిల్లావ్యాప్తంగా శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీషు పరీక్ష జరిగింది. 20,639 మంది విద్యార్థులకుగాను 19,934 మంది హాజరయ్యారు. 705 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. వైఎస్సార్ జిల్లా పులివెందులలో వేర్వేరు పరీక్ష కేంద్రాల్లో చూచి రాస్తున్న ఇద్దరిని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు డీబార్ చేశారు. విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ రాయచోటి పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఇంటర్‌బోర్డు పరిశీలకుడు రవిశంకర్‌నాయక్ వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్లలో, డీవీఈవో శ్రీనివాసులరెడ్డి బద్వేల్‌లోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. 13 సమస్యాత్మక కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు.

ఉచిత ప్రవేశాలు కల్పించాలి

కడప ఎడ్యుకేషన్: జిల్లాలోని అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ప్రవేశాలను కల్పించాలని డీఈఓ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న వర్గాలకు చెందిన అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధిత పిల్లలు, దివ్యాంగులకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయించినట్లు చెప్పారు. అర్హత కలిగిన పిల్లలకు 2023-24 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో ప్రవేశం కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు వార్షికాదాయం రూ. 1,20,000, పట్టణ ప్రాంతాల్లోని వారికి 1,44,000 ప్రాతిపదికన తీసుకుని వారి పిల్లలను అర్హులుగా నిర్ణయించినట్లు డీఈఓ రాఘవరెడ్డి తెలిపారు.

ఇక చకచకా అన్నమయ్య

- ప్రాజెక్టు నిర్మాణంలో పురోగతి
- ఖరారైన టెండర్లు
- ఆమోదం తెలిపిన స్టేట్ లెవెల్ టెక్నికల్ కమిటీ
- వారంలోపు అగ్రిమెంట్ ఖరారు



కూలిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, కడప: అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పురోగతి దిశగా పయనించనుంది. రూ.660 కోట్లతో నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయి. రెండేళ్ల కాలపరిమితిలో ప్రాజెక్టు నిర్మించేందుకు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ టెండర్ దక్కించుకుంది. ఆ మేరకు స్టేట్ లెవెల్ టెక్నికల్ కమిటీ (ఎస్ఎల్‌టీసీ)ఆమోదం లభించింది. రికార్డులు పరిశీలించి అగ్రిమెంటు చేయడానికి ఇరిగేషన్ అధికారులు శ్రీకారం చుట్టారు. వారంలోపు అగ్రిమెంటు ప్రక్రియ పూర్తి కానుంది.

2021 నవంబర్, 19న వరద ఉధృతికి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయింది.ఒక్కమారుగా పరిసర గ్రామాలను వరద నీరు ముంచెత్తింది. దాదాపు 22 మంది మృత్యువాత పడ్డారు. వేలాది ఎకరాలల్లో పంట పొలాలు దెబ్బతిన్నాయి. పశుపక్ష్యాదులు మృతి చెందాయి. ఒక్కమాటలో చెప్పాలంటే అన్నమయ్య ప్రాజెక్టు దిగువనున్న గ్రామాలు కకావికలమయ్యాయి. ముంపు గ్రామాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పట్లో అన్నమయ్య ప్రాజెక్టు పటిష్ట నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఆమేరకు ప్రాజెక్టు నిర్మాణానికి 2022 డిసెంబర్, 26న టెండర్లను ఆహ్వానించారు.

25 గేట్లు..

అన్నమయ్య ప్రాజెక్టుకు గతంలో 5గేట్లు మాత్రమే ఉండేవి. వాటి ద్వారా 2.17లక్షల క్యూసెక్కులు మాత్రమే విడుదల(డిశ్చార్జి) చేసేలా స్పిల్‌వే ఉండేది. అదనంగా 20 గేట్లు ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 25 గేట్లు ఏర్పాటు చేస్తూ, 5.60లక్షల క్యూసెక్కుల నీటి విడుదలకు యోగ్యంగా ఉండే స్పిల్‌వే నిర్మించనున్నారు. రెండేళ్ల కాలపరిమితితో రూ.660.2 కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు టెండర్లను హైదరాబాద్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ దక్కించుకుంది. కమిషనర్ ఆఫ్ టెండర్స్ అనుమతి తర్వాత ఎస్ఎల్‌టీసీకి సిఫార్సు చేసింది. ఎస్ఎల్‌టీసీ రికార్డులను టెండర్ ప్రక్రియను పరిశీలించి మార్చి 9న ఆమోదం తెలిపింది. బ్యాంకు గ్యారెంటీ, కాంట్రాక్టు సంస్థ అనుభవం పరిశీలన చేపట్టి, 2వారాల్లో అగ్రిమెంటు చేసుకోవాలని ఆహ్వానించింది. మార్చి 24లోపు అగ్రిమెంటు చేసుకోవాల్సి ఉంది.

ప్రాజెక్టుకు గతంలో ఉన్న గేట్లు: 5
అదనంగా నిర్మించనున్న గేట్లు: 20
నీటి విడుదల సామర్థ్యం: 2.17 లక్షల క్యూసెక్కులు
మొత్తం గేట్లద్వారా నీటి విడుదల: 5.60 లక్షల క్యూసెక్కులు
నిర్మాణానికి కాలపరిమితి: 24 నెలలు
ఖరారైన టెండర్ మొత్తం: రూ.660 కోట్లు

పటిష్ట నిర్మాణానికి రూపకల్పన...

2.24 టీఎంసీ సామర్థ్యంతో నిర్మించే అన్నమయ్య ప్రాజెక్టు పటిష్ట నిర్మాణానికి డిజైన్ రూపొందించారు. 10వేల ఎకరాల ఆయకట్టుతోపాటు, రాజంపేట, పుల్లంపేట ప్రాంతాలకు తాగునీరు అందించే లక్ష్యంతో రూపొందించారు. ఈ ప్రాజెక్ట్‌కు ఇదివరకూ ఉన్న మట్టి కట్టల స్థానంలో కాంక్రీట్ కట్టలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఎంతటి వరద ఉధృతి ఉన్నా ఏకకాలంలో 5.60లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేసేందుకు అనువైన స్పిల్‌వే, 25గేట్లు ఏర్పాటు చేసేలా డిజైన్ రూపొందించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ దిగువనున్న గ్రామాలకు ఉపద్రవం అనే సమస్యే లేకుండా అనువైన ఆనకట్ట నిర్మాణానికి బీజం పడింది.

రెండేళ్లల్లో పూర్తి చేయాలని లక్ష్యం



అన్నమయ్య ప్రాజెక్టుకు టెండర్లు ఖరారయ్యాయి. ఎస్ఎల్‌టీసీ ఆమోదం సైతం లభించింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అగ్రిమెంట్ చేయించుకునేందుకు పిలిచాం. రెండేళ్ల కాలంలో అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. నిపుణుల సిఫార్సుల మేరకు పటిష్ట నిర్మాణానికి అనువైన డిజైన్‌కు ఆమోదం దక్కనుంది.
– హరినారాయణరెడ్డి, సీఈ

మాట నిలబెట్టుకున్న సీఎం

- వరద బాధిత కుటుంబాల వారికి ఉద్యోగం



ఉద్యోగాలు పొందిన వారితో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి

రాజంపేట: అన్నమయ్య డ్యాం ఎర్త్‌బండ్ తెగిన నేపథ్యంలో నెలకొన్న ప్రకృతిబీభత్సంతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటానని భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారని రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మేడాభవన్‌లో అన్నమయ్య ప్రాజెక్టు వరద వల్ల నిరాశ్రులైన ఆరు కుటుంబాలకు చెందిన వారికి ఏపీఎండీసీలో ఉద్యోగా వకాశాలను కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్హతను బట్టి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వరదబాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కాగా ఉద్యోగాలు పొందిన వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలను తెలియచేశారు. ఉద్యోగం పొందిన వారిలో దివ్యాంగ జాతీయస్థాయి క్రికెట్ క్రీడాకారుడు శివకోటి ఉన్నారు. మందపల్లెకు ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విన్నవించిన నేపథ్యంలో ఉద్యోగం వచ్చిందని సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పీసీ యోగీశ్వరరెడ్డి, సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లె అర్బన్ సర్పంచి జంబుసూర్యనారాయణ, వీరబల్లి ఎంపీపీ రాజారెడ్డి, పార్లమెంటరీ బీసీవిభాగం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సుధాకర్, కో–ఆప్షన్‌సభ్యుడు రాముయాదవ్, రూరల్ వైఎస్సార్‌సీపీ నేత మందరంగంగిరెడ్డి ,దళితనేతలు దాసరి పెంచలయ్య, సత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠకు తెర

- ఎట్టకేలకు తేలిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితం
- పీడీఎఫ్ ఓట్లతో గట్టెక్కిన రామగోపాల్‌రెడ్డి
- తొలి ప్రాధాన్యతలో స్పష్టమైన మెజారిటీ వెన్నపూసకే..
- విజయావకాశాలను దెబ్బతీసిన ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు



రామగోపాల్ రెడ్డి

సాక్షి ప్రతినిధి, అనంతపురం: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఉత్కంఠకు తెరపడింది. 60 గంటల సుదీర్ఘ కౌంటింగ్ అనంతరం ఎట్టకేలకు ఫలితం వెలువడింది. రెండో ప్రాధాన్యత ఓట్లు కలసిరావడంతో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయం సాధించారు. ఆయనకు 7,543 ఓట్ల మెజారిటీ లభించింది. తొలి ప్రాధాన్యత ఓట్లలో మెజారిటీ సాధించడమే కాకుండా..రెండో ప్రాధాన్యతలోనూ ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి చివరి రౌండులో ఓటమి చవిచూశారు. రెండో ప్రాధాన్యత ఓట్లు ఎక్కువగా టీడీపీ అభ్యర్థికి వెళ్లడం, తనకు వచ్చిన ఓట్లలోనూ ఇన్‌వ్యాలిడ్ కావడం వెన్నపూస ఓటమికి కారణాలుగా చెబుతున్నారు.

పీడీఎఫ్ ఓట్లే గెలిపించాయి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ, పీడీఎఫ్ పరస్పర అవగాహనతో పనిచేశాయి. ముఖ్యంగా రెండో ప్రాధాన్యత ఓట్లను పరస్పరం బదిలీ చేసుకున్నారు. ఫలితంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గట్టెక్కగలిగారు. ఈ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు 18వేల పైచిలుకు ఓట్లు లభించాయి. ఆయన ఎలిమినేషన్ సందర్భంగా రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించగా.. ఇందులో ఎక్కువగా టీడీపీ అభ్యర్థికే దక్కాయి. దీనివల్లే టీడీపీ గెలిచినట్టు స్పష్టమవుతోంది. బీజేపీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు వచ్చిన ఓట్లలోనూ రెండో ప్రాధాన్యత ఓట్లు ఎక్కువగా టీడీపీ అభ్యర్థికి వెళ్లాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతిలో ఓడిపోతామన్న భయంతో టీడీపీ నాయకులు ముందే పీడీఎఫ్ నేతలను బతిమాలి మరీ అవగాహన పెట్టుకున్నారు. ఇది వారికి కలిసొచ్చింది.



జేఎన్‌టీయూ(ఏ)లో ఓట్ల లెక్కింపు దృశ్యం

ఉత్కంఠ నడుమ..

కౌంటింగ్ కేంద్రంలో టీడీపీ నాయకులు అలజడి సృష్టించారు. ఆ పార్టీ ప్రధాన నాయకులు స్వతంత్ర అభ్యర్థులకు ఏజెంట్లుగా వచ్చి కౌంటింగ్ కేంద్రంలోనే తిష్ట వేశారు. కౌంటింగ్ ఆద్యంతం అక్కడున్న సిబ్బందిని ఆందోళనకు గురిచేశారు. ఇదే క్రమంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి చెందిన ఓట్లు సైతం కొన్ని టీడీపీ కట్టల్లోకి వెళ్లినట్టు తేలింది. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మొత్తం ఓట్లను రీకౌంటింగ్ చేయాలని పట్టుపట్టారు. కానీ ఆ బాక్సు వరకూ మాత్రమే కౌంట్ చేస్తామని, మొత్తం రీ కౌంటింగ్ కుదరదని అధికారులు చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో అక్రమాలపై అభ్యర్థి వెన్నపూసతో పాటు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మండిపడ్డారు. ఇందుకు నిరసనగా వెన్నపూస, విశ్వ కౌంటింగ్ కేంద్రం వద్ద కొద్దిసేపు ఆందోళన చేపట్టారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగింది. ఈ నెల 16వ తేదీ ఉదయం 8 గంటలకు మొదలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ 18వ తేదీ రాత్రి 8 గంటలకు ముగిసింది. మూడు రోజుల పాటు బ్యాలెట్ బాక్సుల మధ్య ఉద్యోగులు, పోలింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు గడిపారు. తొలి రోజు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నువ్వా నేనా అంటూ ఊరించగా.. రెండో రోజు, మూడవ రోజు పట్టభద్రుల ఓట్ల లెక్కింపు, ఫలితాల సరళి నరాలు బిగుసుకుపోయేలా చేశాయి. ప్రధాన రాజకీయ పార్టీల అభిమానులు టీవీల ముందు అతుక్కుపోయారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ, టీడీపీ అభ్యర్థుల మధ్య మెజారిటీ తక్కువగా నమోదు కావడంతో ఏ రౌండులో ఏమవుతుందోనన్న ఉత్కంఠ కొనసాగింది.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన అభ్యర్థులకు వచ్చిన తొలిప్రాధాన్యత ఓట్ల వివరాలు

అభ్యర్థి	ఓట్లు
వెన్నపూస రవీంద్రారెడ్డి (వైఎస్సార్‌సీపీ)	95,969
బి.రామగోపాల్‌రెడ్డి (టీడీపీ)	94,149
ఎస్.రాఘవేంద్ర (బీజేపీ)	7,412
పోతుల నాగరాజు (పీడీఎఫ్)	18,758
కమ్మూరు నాగరాజు (స్వతంత్ర)	1,632

పోలైన మొత్తం గ్రాడ్యుయేట్ ఓట్లు: 2,45,687
చెల్లని ఓట్లు : 19,239
చెల్లిన ఓట్లు: 2,26,448

‘రెండో ప్రాధాన్యత’ లెక్కింపు తర్వాత వైఎస్సార్‌సీపీ, టీడీపీ అభ్యర్థులకు వచ్చిన మొత్తం ఓట్లు

బి.రామగోపాల్‌రెడ్డి (టీడీపీ): 1,09,781
వెన్నపూస రవీంద్రారెడ్డి (వైఎస్సార్‌సీపీ): 1,02,238
మెజారిటీ: 7,543

షిఫ్ట్‌ల వారీగా విధులు

ఓట్ల లెక్కింపు సందర్భంగా 200 మంది రెవెన్యూ సిబ్బంది, మరో 200 మందికి పైగా పోలీస్ సిబ్బంది మూడు షిఫ్ట్‌లుగా పనిచేశారు. కలెక్టర్‌తో పాటు ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ముగిసింది. 12 మంది టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు పోలైన 25 వేల పై చిలుకు ఓట్లు, 49 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులకు పోలైన 2.45 లక్షల ఓట్లను రాత్రింబవళ్లు లెక్కించారు. ఈ ఓట్ల లెక్కింపు సాధారణ ఎన్నికల ఫలితాలను తలపించాయని ప్రజలు చర్చించుకున్నారు.

మిశ్రమ ఫలితాలు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. టీచర్స్ ఎమ్మెల్సీగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎంవీ రామచంద్రారెడ్డి గెలుపొందగా, పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డి గెలుపొందారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇదే తొలిసారి. పోటీ చేసిన తొలిసారే బోణీ కొట్టడం విశేషం.

వడగండ్లు.. కడగండ్లు



వేంపల్లె: నేలకూలిన అరటి చెట్లు

- ఈదురుగాలులతో వర్షం
- నేలకొరిగిన భారీ వృక్షాలు, అరటి, మామిడి తోటలు



వాహనంపై పడిన వడగండ్లు

వేంపల్లె/పెండ్లిమర్రి : జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం వర్షం కురిసింది. వేంపల్లె, పెండ్లిమర్రి మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. ఎన్నో ఏళ్ల నాటి భారీ వృక్షాలు, అరటి, మామిడి చెట్లు నేలకొరిగాయి. వేంపల్లె పట్టణంలో రోడ్లు జలమయమయ్యాయి. రోడ్డుకు అడ్డంగా వేపచెట్లు కూలిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వృక్షాలపై విద్యుత్ తీగలు పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అంతేకాక మండలంలోని అమ్మగారిపల్లె, వేంపల్లె గ్రామాల్లో వడగండ్ల వర్షం కురిసింది. అలాగే వందల ఎకరాలలో అరటి, మామిడి తోటలు నేలకొరిగాయి.దీంతో రైతులకు నష్టం వాటిల్లింది. తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. పెండ్లిమర్రి మండలం కొత్తగంగిరెడ్డిపల్లె, నందిమండలం, ఉలవలపల్లె, కొండూరు, తుమ్మలూరు, నాగాయపల్లె గ్రామాల పరిధిలో వడగళ్ల వాన కురిసింది.సాగులో ఉన్న అరటి, చీనినిమ్మ, నూగు, పసువు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.




వేంపల్లె: విద్యుత్ తీగలపై పడిన భారీ వృక్షం



అమ్మగారిపల్లెలో నేలరాలిన మామిడి కాయలు

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



YSR జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 86888 30051 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కడప	రూ. 775/-	మైదుకూరు	రూ. 920/-
కమలాపురం	రూ. 615/-	పులివెందుల	రూ. 760/-
ప్రొద్దుటూరు	రూ. 690/-	జమ్మలమడుగు	రూ. 625/-
బద్వేల్	రూ.1,105/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

మొరాయించిన గూడ్స్ రైలింజన్

రాజంపేట : హస్తవరం-నందలూరు రైల్వేస్టేషన్ల మధ్య సమీపంలో కురిసిన భారీ వర్షానికి గూడ్స్‌రైలింజన్ మొరాయించింది. ఈ సంఘటన శనివారం రాత్రి గుండ్లూరు సమీపంలో చోటు చేసుకుంది. బళ్లారికి వెళ్లే జేఎస్‌డబ్ల్యూ గూడ్స్‌రైలు హస్తవరం నుంచి బయలుదేరిన అనంతరం చెయ్యేరు వంతెనకు దగ్గరలో రైలింజన్‌లో సాంకేతికలోపం తలెత్తింది. కుండపోత వర్షం కారణంగా ఈ పరిస్థితులు నెలకొన్నాయని రైల్వే వర్గాలు తెలిపాయి. గంటరన్నకు పైగా గూడ్స్ కదలకపోవడంతో నందలూరు రైల్వేకేంద్రం నుంచి ఏసీలోకోను హస్తవరం వైపు పంపించారు. మొరాయించిన గూడ్స్‌రైలుకు జత చేసి నందలూరుకు తీసుకొచ్చారు. రాంగ్‌లైను వెళ్లి ఈ రైలును క్లియర్ చేశారు. అప్పటికే హస్తవరం చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలును నిలిపివేశారు. అలాగే గుంటూరు-తిరుపతి మధ్య నడిచే ప్యాసింజర్ రైలుకు కూడా అంతరాయం కలిగింది. ఈ రెండు రైళ్లు గంటన్నరకు పైగా ఆలస్యంగా నడవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. మొరాయించిన గూడ్స్‌రైలు క్లియర్‌కు యుద్ధప్రాతిపదకన చర్యలు తీసుకున్నారు.

పేకాట కేసులో బీజేపీ నేతతోపాటు 14 మంది అరెస్ట్

కడప అర్బన్ : కడప చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ ఖాళీ ప్రదేశంలో శనివారం బీజేపీ నేత దుర్గాప్రసాద్‌రెడ్డితో పాటు 14 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ శ్రీరామ్ శ్రీనివాసులు, ఎస్‌ఐ ఎస్‌కే రోషన్, హెడ్‌కానిస్టేబుళ్లు రామసుబ్బారెడ్డి, సుధాకర్ తమ సిబ్బందితో కలిసి.. పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.7,46,820 నగదుతో పాటు, 17 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో బీజేపీ నగర నాయకుడు దుర్గాప్రసాద్ రెడ్డితోపాటు 14 మందిని ఉన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ నారపుర వేంకటేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు
టెండరు ప్రకటన

శ్రీనారపుర వేంకటేశ్వరస్వామి దేవాలయం, జమ్మలమడుగు వద్ద 03.05.2023 నుండి 13.05.2023 వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవములు-2023కు సంబంధించిన [illegible] మరియు [illegible] వర్క్స్ నిర్వహణ కోసం శ్రీ ఎన్.వి.ఎస్. దేవాలయం, జమ్మలమడుగు ప్రక్కన గల ఖాళీ స్థలం భూమి [illegible] కోసం 10.04.2023న మ. 2.30 గంటలకు ఆఫ్‌లైన్ టెండర్ [illegible] నిర్వహించుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ ఫారాలు 21.03.2023 నుండి 10.04.2023న ఉ॥11 గంటలకు వరకు శ్రీనారపుర వేంకటేశ్వరస్వామి దేవాలయం, జమ్మలమడుగు కార్యాలయంలో లభించును. తరువాత వివరాల కోసం [illegible] శ్రీ ఎన్.వి.ఎస్. [illegible], జమ్మలమడుగు ఫోన్:9490912445 సంప్రదించవచ్చును.

ROC No.PR4 /13952 /Adv.No.437 / PRO / 2023 / Dt. 18.03.2023 కార్యనిర్వహణాధికారి

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్
ప్రాంతీయ కార్యాలయము - కడప
బంగారు నగల వేలం ప్రకటన

[illegible] 29.03.2023 [illegible] 1.00 [illegible] ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, కడప కాగితాలపెంట బ్రాంచ్ [illegible] 29.03.2023 [illegible] 3.00 [illegible]

క్ర. సం.	అప్పు ఖాతా సంఖ్య	ఖాతాదారుని పేరు, చిరునామా	లోను తేదీ	బరువు మొత్తం గ్రా.
		కాగితాలపెంట బ్రాంచ్		
1	91146949228	[illegible], డి.నెం.6/134, [illegible], పెండ్లిమర్రి, కడప.	28.12.2021	351.8
		చెన్నూరు బ్రాంచ్		
2	91139305872	[illegible]	28.06.2021	15.8
		వీరపునాయునిపల్లి బ్రాంచ్		
3	91145869536	[illegible]	01.12.2021	10.6
		కమలాపురం ఎక్స్ రోడ్స్ బ్రాంచ్		
4	91139988450	[illegible], కడప.	13.07.2021	27.3

గమనిక: [illegible] 25,000/- [illegible] 29.03.2023 [illegible]

ప్రదేశం: కడప
తేది: 18.03.2023
సం॥: అధీకృత అధికారి
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, రీజనల్ ఆఫీసు, కడప.

అన్నమయ్య వర్ధంతి ఉత్సవాలు ప్రారంభం

- పాల్గొన్న అన్నమయ్య వంశీకులు
- గోష్టిగానం చేసిన అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు

రాజంపేట : పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల 520 వర్ధంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక, 108 అడుగుల అన్నమయ్య విగ్రహ ప్రాంతంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తాళ్లపాక అన్నమయ్య ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ధ్యాన మందిర ఆవరణలోని చెన్నకేశవస్వామి ఆలయం, సుదర్శనచక్ర దేవాలయం, శ్రీ సిద్దేశ్వరాలయాలను సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు.

అన్నమయ్యకు వంశీకుల పూజలు

ధ్యాన మందిరంలో ఉన్న అన్నమయ్య విగ్రహానికి అన్నమయ్య 12వ తరానికి చెందిన వంశీకులు నాగరేవతి, పద్మావతిల కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించారు. తాళ్లపాక వీధుల్లో అన్నమాచార్యుని ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు చేశారు. ముందుగా విగ్రహానికి పూజలు నిర్వహించారు. గ్రామస్తులు కాయకర్పూరం సమర్పించారు. ఊరేగింపులో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పాల్గొని, కీర్తనలు ఆలపించారు. ధ్యాన మందిరంలోని ఆవరణలో ఏర్పాటు చేసిన కళావేదిక వద్ద కళాకారులు సప్తగిరి గోష్టిగానం నిర్వహించారు.


అన్నమయ్య విగ్రహానికి ప్రత్యేక అలంకరణ

పల్లకీ సేవలో ఆకేపాటి

రాజంపేట రూరల్ : తొలి వాగ్గేయ కారుడు తాళ్లపాక అన్నమాచార్యులకు నిర్వహించిన పల్లకీ సేవలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలోని తాళ్లపాక గ్రామంలో శనివారం మొదలైన శ్రీతాళ్లపాక అన్నమాచార్యుల 520వ వర్ధంతి వేడుకలలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి పాల్గొని ముందుగా పూజలు చేశారు. అనంతరం ఆకేపాటి మాట్లాడుతూ తాళ్లపాక అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చొప్పా యల్లారెడ్డి, వీరబల్లి ఎంపీపీ గాలి వీటి రాజేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ దాసరి ప్రశాంతి పెంచలయ్య, ఎంపీటీసీ ఏ మధుబాబు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

వైవీయూ క్రీడాకారుడి ప్రతిభ

- అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో కాంస్యపతకం
- రాణించిన రవిశంకర్

కడప స్పోర్ట్స్/కమలాపురం : చండీఘర్‌లో ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో యోగివేమన విశ్వవిద్యాలయం నుంచి ప్రాతినిథ్యం వహించిన రవిశంకర్ 81 కేజీల విభాగంలో సత్తా చాటారు. స్నాచ్ విభాగంలో 130 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ విభాగంలో 168 కిలోలతో కలిపి మొత్తం 298 కిలోల బరువు ఎత్తి పోటీలో మూడో స్థానంలో నిలిచి కాంస్యపతకం సాధించాడు. కాగా ఈయన కమలాపురంలోని సీఎస్‌ఎస్‌ఆర్ అండ్ ఎస్‌ఆర్‌ఆర్‌ఎం డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీకాం చదువుతూ వైవీయూ నుంచి ప్రాతినిథ్యం వహించాడు. వైవీయూ విద్యార్థి ప్రతిభ పట్ల విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య జింక రంగజనార్థన, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య కె.కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైవీయూ క్రీడాబోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ వరుసగా వైవీయూకు ఆలిండియా స్థాయిలో రెండో పతకం రావడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా త్వరలో నిర్వహించనున్న ఖేలో ఇండియా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వైవీయూ నుంచి ముగ్గురు పురుష వెయిట్‌లిఫ్టర్లు, ఇద్దరు మహిళా వెయిట్ లిఫ్టర్లు, ఇద్దరు అథ్లెట్స్ ఎంపికవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కాగా కళాశాల విద్యార్థి ప్రతిభ పట్ల కమలాపురం సీఎస్‌ఎస్‌ఆర్ అండ్ ఎస్‌ఆర్‌ఆర్‌ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.వి.రాజగోపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ బి.నరహరి, జిమ్ ట్రైనర్ సుమన్ అభినందనలు తెలిపారు.



రవిశంకర్‌ని అభినందిస్తున్న నిర్వాహకులు

కారు బోల్తా.. యువకుడి దుర్మరణం

గుర్రంకొండ : మండలంలోని నడిమికండ్రిగ పంచాయతీ ఎరుకల వారి ఇళ్ల వద్ద కారు బోల్తా పడి యువకుడు దుర్మరణం చెందగా, నలుగురికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఎరుకలవారి ఇళ్లకు సమీపంలో ఎన్‌హెచ్ 340 జాతీయ రహదారి నిర్మాణ క్యాంపు కార్యాలయం ఉంది. ఇక్కడి నుంచి రోజూ కూలీలు, ఉద్యోగులు మదనపల్లెకు సమీపంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులకు వెళుతుంటారు. సాయంకాలం పనులు ముగించుకొని మళ్లీ క్యాంపు కార్యాలయానికి వాహనాల్లో చేరుకుంటారు. వైఎస్సార్ జిల్లా దువ్వూరు మండలం ఖానాగుడి గ్రామానికి చెందిన ఎస్.ఇంతియాజ్(32) ఎస్‌ఆర్‌కే కంపెనీలో జేసీబీ ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. శుక్రవారం రాత్రి అంగళ్లు సమీపంలో పనులు ముగించుకొని సంస్థకు చెందిన కారులో కూలీలు ఉదయ్‌కుమార్, రత్నకుమార్, నానాజీ, డ్రైవర్ రామాంజుతో కలసి తమ క్యాంపు కార్యాలయానికి బయలుదేరాడు. క్యాంపు కార్యాలయానికి కొంత దూరంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఇంతియాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్, ముగ్గురు కూలీలకు గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

అత్తపై కత్తితో దాడి

కడప అర్బన్ : కడప వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని పల్లాభాస్కర్ హాస్పిటల్ సమీపంలో శనివారం పాతకడపకు చెందిన కంచర్ల బాలు తన అత్త ఓబుళమ్మపై కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఓబుళమ్మ కుమార్తె శ్రీరాములమ్మకు, కంచర్ల బాలుకు వివాహం జరిగింది. ఇటీవల కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. బాలుపై అత్త ఓబుళమ్మ, తన భార్య శ్రీరాములమ్మతో కలిసి చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీస్‌స్టేషన్‌లో తనపై ఫిర్యాదు చేయడానికి అత్తే కారణమని భావించి శనివారం దాడి చేసినట్లుగా సమాచారం. తీవ్ర గాయాల పాలై న ఓబుళమ్మను 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు.

బస్సు, ఆటో ఢీకొని ఒకరి మృతి

ప్రొద్దుటూరు క్రైం : లింగాపురం సమీపంలో ఆర్టీసీ హైర్ బస్సు-ఆటో ఢీకొన్న సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న కట్టమీద సుబ్బరాయుడు (52) మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు.. ప్రొద్దుటూరు మండలంలోని ఈశ్వరరెడ్డినగర్‌కు చెందిన సుబ్బరాయుడుతోపాటు నలుగురు శుక్రవారం రాత్రి ఆటోలో చాపాడు మండలంలో జరిగే దేవరకు బయలుదేరారు. ఈ క్రమంలో లింగాపురం సమీపంలోకి వెళ్లగానే బస్సు పెట్రోల్ బంకులో నుంచి బయటికి వస్తూ ప్రొద్దుటూరు వైపు వెళ్లేందుకు యూ టర్న్ తీసుకుంది. బస్సు ఇండికేటర్లు వేసుకోకుండా రావడంతో ఆటో వెళ్లి ప్రమాదవశాత్తు ఢీకొంది. ఈ సంఘటనలో సుబ్బరాయుడు మృతి చెందగా మరో నలుగురు గాయపడ్డారు. వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ హైమావతి తెలిపారు.

ట్రక్కు అదుపు తప్పి నలుగురికి గాయాలు

జమ్మలమడుగు రూరల్ : గండికోట కోట్టాలపల్లె రహదారిలో వేరుశనగ లోడ్‌తో వస్తున్న మినీ ట్రక్కు బోల్తా పడటంతో నలుగురు గాయాల పాలయ్యారు. దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన వెంకటరమణ, బాల ఓబుళరెడ్డి, చెన్నారెడ్డి, చంద్రాయుడు శనివారం గండికొట్టాల గ్రామంలో వేరుశనగ కాయలు కోనుగోలు చేసి మినీ ట్రక్కులో తీసుకుని వస్తుండగా మార్గంమధ్యలో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. వారిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భవిష్యత్తు టీడీపీదే

మాజీమంత్రి సోమిరెడ్డి

కడప రూరల్ : ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను చూశాక భవిష్యత్తు టీడీపీదేనని స్పష్టమైందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. కడపలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 108 నియోజకవర్గాల్లో టీడీపీకి అనుకూలంగా ఓట్లు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే కోస్తాంధ్ర ప్రాంతంలో 2, పశ్చిమ రాయలసీమలో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్నామన్నారు. 2024లో జరిగే సాధారణ ఎన్నికల్లో టీడీపీకి తీర్పు అనుకూలంగా ఉంటుందని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, హరి, జనార్దన్ పాల్గొన్నారు.

జనన, మరణాలను నమోదు చేయాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రతి ప్రైవేటు ఆస్పత్రిలో జరిగే ప్రసవాలతోపాటు జనన, మరణాలను పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. శనివారం కడప డివిజన్ పరిధిలోని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యం, వైద్యులకు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ ఆక్సిడెంట్ డేటా, గర్భస్థ పూర్వ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన, మరణాలతోపాటు అంటు వ్యాధులు, అంటువ్యాధులు కానివి, మలేరియా, డెంగీ, టైఫాయిడ్, టీబీ వ్యాధులను నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రమాదాల బారిన పడిన వారికి అందిన చికిత్స వివరాలను ఐఆర్‌ఏడీలో నమోదు చేయాలని సూచించారు. పీసీఎస్‌అండ్ పీఎన్‌డీటీ డెమో ప్రమీల, డాక్టర్ ఉమామహేశ్వరకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రిలో స్కాన్ సెంటర్లలో రికార్డులు పక్కాగా ఉండాలన్నారు. డాక్టర్ శశిభూషణరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు యాజమాన్యాలు తమకు సహకరించాలన్నారు. ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాంజనేయులు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వివరాలతో కూడిన పుస్తకాలను డీఎంహెచ్‌ఓతోపాటు ఇతర వైద్యాధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఖాజామోహిద్దీన్, మనోరమ, ఫరూఖ్, ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు పాల్గొన్నారు.


వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వివరాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌ఓ నాగరాజు

చిరుధాన్యాల సాగుతో అధిక ఆదాయం

కడప అగ్రికల్చర్ : చిరుధాన్యాల సాగులో తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందవచ్చని కృషి విజ్ఞానకేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య పేర్కొన్నారు. శనివారం ఊటుకూరు కృషి విజ్ఞానకేంద్రం (కేవీకే)లో అంతర్జాతీయ చిరుధాన్యాల సమ్మేళన ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లాలోని పలు గ్రామాల నుంచి రైతులు హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ రాగి, కొర్ర, సజ్జ, జొన్నలు వంటి చిరుధాన్యాలపైన రైతులు మక్కువ పెంచుకోవాలన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి ఇవి ఎంతగానో ఉపయోగడతాయన్నారు. వీటిని తక్కువ ఖర్చుతో సాగు చేసి అధిక దిగుబడి, అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. చిరుధాన్యాలలో ఇనుము, ఖనిజ, లవణాలు, పీచు పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు. వీటిని మనషి దైనందిన అలవాట్లలో భాగం చేసుకోవాలన్నారు. దీంతో చిరుధాన్యాల విస్తీర్ణం పెరిగి చిరుధాన్యాల ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ పెరుగుతుందన్నారు. కేవీకేలో కూడా చిరుధాన్యాల ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏరువాక సేద్య విభాగపు శాస్త్రవేత్త ప్రత్యూష చిరుధాన్య పంటలు, రకాలపై క్షుణంగా వివరించారు. శాస్త్రవేత్త శిల్పకళ చిరుధాన్యాలకు ఆశించు వివిధ పురుగులు, తెగుళ్ల, యాజమాన్య పద్ధతులపై వివరించారు. శాస్త్రవేత్త మహేష్‌బాబు వ్యవసాయ యాంత్రీకరణ ప్రాముఖ్యతపై తెలిపా రు. అనంతరం శాస్త్రవేత్త ప్రశాంతి చిరుధాన్యాలపై శిక్షణ నిర్వహించి జొన్న, కొర్ర, రాగులు వంటి చిరుధాన్యాలతో బిస్కెట్, మురుగులు, లడ్డూలను తయారు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయి మహేశ్వరి, మానస, ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు రామలక్ష్మీదేవి, వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య

న్యాయం చేయాలంటూ సెల్‌టవర్ ఎక్కిన రైతు

వీరపునాయునిపల్లె : తనకు న్యాయం చేయాలంటూ ఓ రైతు సెల్ టవర్ ఎక్కాడు. చివరకు అధికారుల హామీతో కిందకు దిగాడు. ఈ సంఘటన మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలో శనివారం చోటుచేసుకుంది. రైతు మనోహర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రామ్‌ప్రసాద్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి ఇద్దరూ చిన్నాయన, పెద్దనాయన కుమారులు. వీరిద్దరికి భూ తాగాదా ఏర్పడటంతో కోర్టును ఆశ్రయించారు. సగ భాగాలుగా పంచుకోవాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో తమ భూమికి సంబంధించిన హద్దుల్లో మనోహర్‌రెడ్డి ఇటీవల పోల్లు నాటాడు. అయితే రామ్ ప్రసాద్‌రెడ్డి అతడి మీద దాడి చేసి వాటిని తీసుకెళ్లాడు. పోలీసులకు చెప్పినా చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలోనే తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి కోర్టు ఉత్తర్వులను అందజేసి తమ పొలానికి కొలతలు వేసి హద్దులు చూపాలని కోరాడు. అధికారులు రామ్‌ప్రసాద్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి, తరువాత కొలతలు వేస్తామని తెలిపారు. శనివారం కార్యాలయానికి వెళ్లి అడుగగా కొలతలు కొద్ది రోజులు ఆపాలని ఆర్డీఓ చెప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో కోర్టు ఉత్తర్వులున్నా హద్దులు చూపకుండా అధికారులు నాన్చుతున్నారంటూ మనోహర్‌రెడ్డి శనివారం సెల్ టవర్ ఎక్కాడు. విషయం తెలుసుకొన్న తహసీల్దార్ ఉదయ భారతి, మండల సర్వేయర్ మదన్‌మోహన్ రెడ్డి మరియు పోలీసులు అక్కడికి చేరుకుని మనోహర్‌రెడ్డిని కిందకు దిగమని చెప్పారు. వెంటనే కొలతలు వేయిస్తామంటేనే కిందికి దిగుతానని, లేకపోతే ఇక్కడే ఉంటానని అతడు భీష్మించుకున్నాడు. చివరకు కొలతలు వేస్తామని హామీ ఇవ్వడంతో మనోహర్‌రెడ్డి కిందికు దిగాడు. సర్వేయర్ అతడి పొలానికి కొలతలు వేసి హద్దులు చూపించడంతో కథ సుఖాంతమైంది.


సెల్ టవర్‌పై కూర్చొని ఉన్న మనోహర్‌రెడ్డి

ప్రత్యేక లోక్ అదాలత్‌లో 24 కేసుల పరిష్కారం

జిల్లాలో 19 బెంచీలు ఏర్పాటు

కడప అర్బన్ : జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో 24 కేసులు పరిష్కరించారు. దీనిని జాతీయ న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. మొత్తం 19 బెంచీలు ఏర్పాటు చేశారు. కడపలో 1, ప్రొద్దుటూరు 5, రాయచోటి 2, రాజంపేట 2, బద్వేల్, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు, సిద్దవటం, నందలూరు, రైల్వేకోడూరులో ఒక్కో బెంచీని ఏర్పాటు చేశారు. కక్షిదారులకు నష్టపరిహారంగా రూ.54,30,000 చెల్లించారు. కడప బెంచీలో ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్ కేసులను పరిష్కరించారు. కోవిడ్-19 నియమాళిని పాటిస్తూ ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ క్యాంపును నిర్వహించారు. కేసులు రాజీ చేసేందుకు కృషి చేసిన న్యాయవాదులు, పోలీసులు, వైద్య అధికారులకు నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గీత, జిల్లా న్యాయసేవాధికారసంస్థ ఇన్‌చార్జి సెక్రటరీ, జడ్జి ఎస్. హేమలత కృతజ్ఞతలు తెలియజేశారు.



కక్షిదారులతో మాట్లాడుతున్న ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంతియాజ్ అహమ్మద్

ఘర్షణ.. ఇరు వర్గాలపై కేసు నమోదు

టీడీపీ నాయకుల అత్యుత్సాహంతోనే గొడవ

తొండూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి మెజార్టీలో ఉన్నారని ప్రచారం జరిగింది.

దీంతో టీడీపీకి చెందిన కార్యకర్తలు బైకులు రైడ్ చేస్తూ, బాణా సంచా పేల్చుతూ.. వైఎస్సార్‌సీపీ తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి ఇంటి సమీపంలో రాగానే.. 'చిన్నపిల్లలు ఉన్నారు.. శబ్దం చేసుకోకుండా వెళ్లాలి' అని వైఎస్సార్‌సీపీ నాయకులు నవభారత్‌రెడ్డి అన్నారు. దీంతో టీడీపీ కార్యకర్తలు 'మీరేంది మాకు చెప్పేది' అంటూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఇళ్లపై రాళ్లు విసరడంతో.. దీంతో ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. దీంతో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ హనుమంతు తెలిపారు. ఈ కేసుపై విచారణ చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీదే మళ్లీ అధికారం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి, మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం రెండు పట్టభద్రుల స్థానాలు మాత్రమే టీడీపీ గెలుచుకోగలిగిందన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడక ముందు వైఎస్సార్‌సీపీ 30 శాతం దొంగ ఓట్లు నమోదు చేసి దౌర్జన్యం చేస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారని.. అలాగైతే ఇప్పుడు రెండు స్థానాల్లో టీడీపీ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కాగా, 2024లో సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తప్పక అధికారం చేపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. పగటి కలలకు స్వస్తి పలకాలని టీడీపీ నాయకులకు హితవు పలికారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

FREE TRAINING

■ Praise The lord పేద అమ్మాయిలకు Hyd కంపెనీల్లో ఫ్రీ-వసతి, HR మేనేజ్ + మీడియా ప్లానర్+డిజి మా॥ + కంప్యూటర్ జాబ్స్ + ప్రొఫెషనల్ కోర్సుల 180వేల ట్రైనింగ్ తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం. డిగ్రీ + స్మార్ట్ ఫోన్ మస్ట్. Ph: 9182242932 [HA-2439]

REAL ESTATE

PLOT FOR SALE

■ Maruthinagar Near Kesavareddy School 11సెంట్లు స్థలం అమ్మబడును. అనంతపురం సంప్ర: 8500236681 [H-796737]

■ భావ్యం న్యూ HMDA వెంచర్ హైదరాబాద్ @ కొత్తూరు బెంగుళూరు హైవే 1 K.M అన్ని డె॥ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్ 50% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు కలవు. Ph: 9951329192 [HA-833]

■ తిరుపతి Collector Office కి దగ్గర తిరుపతి -చెన్నై హైవే కి 300 అడుగుల దగ్గర లో దక్షిణం మరియు పడమర ముఖం గల Approval Plot అమ్మకానికి కలదు.సంప్ర: 9492813793. [T-4094]

LAND FOR SALE

■ Jammalamadugu, Sai Shivani Kalyana mandapam beside 2.34 Acer Land for Sale Contact: 9849546668 [HA-57739]

■ 45 సెంట్లు కమర్షియల్ బిట్, దేవుని గడప 60FT రోడ్ పైన, హోటల్స్, ఫంక్షన్ హాల్స్ 2&4 వీలర్ షోరూమ్స్, హోటల్స్‌కి అనుకూలంగా ఉంటుంది. Ph: 8977613029 [HA-10240]

■ For Sale Single bit prime Land of 163 Acres. Clear title. Near Highway. road-front. Excellent environment for living, business and agriculture. Red soil with high iron content. Nawabpet (V),Chityala(M),Jayashankar Bhupal pally (D). Contact: 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26338]

LEASE / RENT / SALE

■ చిత్తూరుజిల్లా పుంగనూరు-చౌడేపల్లి రోడ్డు బోయకొండ ఆర్చి ప్రక్కన 6ఎకరాల పౌల్ట్రీ ఫామ్, 50వేల కోళ్ల కెపాసిటీ కల, కొట్రస్,టేకుచెట్లు,టోటల్ రన్నింగ్ కండిషన్ కలిగిన పౌల్ట్రీఫామ్ బాడుకు/లీజు/ అమ్మబడును.✆9642104264, 9440216266. [T-2122]

TO-LET

■ కడప టౌన్, Y.V. స్ట్రీట్ సమీపం ట్రంక్ రోడ్డులో కైలాస్ కాంప్లెక్స్ నందు ఆఫీసులకు, వ్యాపారాలకు, కోచింగ్ సెంటర్స్, టైలర్స్, బ్యూటీక్లినిక్, ఫ్యాన్సీ షాపు, డాక్టర్స్ అనువైన చిన్న పెద్ద రూములు గ్రౌండ్ ఫ్లోర్‌లో, 1st ఫ్లోర్ లో గలవు. 9440280825, 9177191847. [C-781460]

SERVICES

■ పర్సనల్, బిజినెస్,ప్రాపర్టీ, ల్యాండ్స్ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్ చేసుకొని అతి తక్కువ వడ్డీకి వారం రోజులలో రుణంఇవ్వబడును. ఏజెంట్స్ కావలెను. 8598800260, 8901923173. [T-1783]

పేరు మార్చుకోబడినది

■ SHAIK ABEEBULLA BASHA అను నా పేరును SHAIK HABEEBULLA BASHA గా మార్చుకోబడినది. నా చిరునామా: SHAIK HABEEBULLA BASHA, S/o. SHAIK RAHIM SAB, R/o. D.No: 12/78-A, Mahammad Pura Street, Kottapalli, Rayachoty (Town & Mandal), Annamayya (District), A.P. [C-781449]

VAASTU

■ గౌరు తిరుపతిరెడ్డి గౌరువాస్తు M.మునెయ్య వాస్తు విజ్ఞానశాస్త్ర, పూర్తివాస్తు కొరకు సంప్రదించండి. ఆంధ్ర/ తెలంగాణా ఎక్కడికైనా రాగలము. 100% గ్యారంటీ. సంప్ర: 9640964570, 9177034145 [G-781763]

ASTROLOGY

■ శ్రీ బాలాజీ అనుగ్రహ జ్యోతిష్య పీఠం పండిట్: శ్రీ బాలాజీ అనుగ్రహ ఆరదనతో విద్య, ఉద్యోగం, భార్యా భర్తల గొడవలు, కోర్టు కేసులు, వ్యాపారం, సంతానం, సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కారం. Ph: 9902893454 [H-793586]

HEALTH CARE

NEURO

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060. [T-465]

AYURVEDIC

■ డా.శివరెడ్డి,BAMS,MSC(PSY),సురక్ష ఆయుర్వే మల్టీస్పెషాలిటీహాస్పిటల్,పంచకర్మ, అన్ని రకాల వైద్యసేవలు,18-3-52E,ఖాదీకాలనీ,Opp. జగన్మాత చర్చి,తిరుపతి,9494424010,9177343237. [T-4076]

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1104]

WANTED

■ G.K.S.Plywood & hardware Shoow room నందు పనిచేయుటకు అనుభవం గల వర్కర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.లోకల్ వారికి ప్రాధాన్యత. ప్రొద్దుటూరు.సంప్ర:8885225664, 9989434587. [C-781441]

■ హరూన్ బజాజ్ (శ్రీ వీలర్స్) షోరూం, పులివెందుల, మైదుకూరు, ప్రొద్దుటూరు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రొద్దుటూరు నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 8143313688 Q:Inter, డిగ్రీ. [C-781445]

■ ఉద్యోగాలు: S.R. నూతనంగా ప్రారంభిస్తున్న బ్రాంచ్‌లలో జాబ్ చేయుటకు యువతీ, యువకులకు అవకాశం. Q: 10th, ఇంటర్, డిగ్రీ (P/F), Age: 18 to 28 నో ఫీజ్, Cell: 9177342337. [WA-6917]

■ Wanted Full time with Computer Skill Office Assistant for medical Agency at Kadapa. Must be a Graduate, Kadapa Local Candidates only. 9885218629, 8437437044. [C-781465]

■ సెక్యూరిటీగార్డ్స్ సూపర్‌వైజర్స్ హైదరాబాద్‌లో పని చేయుటకు కావలెను. జీతం: 13,000 -15,000/- రూం+భోజనం ఫ్రీ. Ph: 7569329230, 9848229947 [HA-10373]

■ విజయవాడలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి వృద్ధులను, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దె చూసుకొ నుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనం 94942 25282, 72070 72559 [B-970]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792834]

■ ప్రముఖ MNC కంపెనీ (స్టీలు ఫ్యాక్టరీ తాడిపత్రి), లో పనిచేయుటకు అసిస్టెంట్ Cooks, కిచెన్ హెల్పర్ కావలెను, (భోజనం + వసతి) సదుపాయం కలదు ఫోన్ : 9866355113 [HA-92467]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795232]

■ మదనపల్లి బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్, ప్యాకింగ్ హెల్పర్స్ & అటెండర్స్ కావలెను, జీ:10,000, వ:20-35, PF, ESI కలదు, 9989139239, 7702496719. [T-1196135]

■ తిరుపతిలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు, అనుభవజ్ఞులు అయినటువంటి స్త్రీ, మరియు పురుషులు ఏజెంట్స్‌గా కావలెను. జీతం మరియు కమీషన్ ఇవ్వబడును. గమనిక: (లేడీ రిసెప్షనిస్ట్ కావలెను.) Ph: 8919047390 [HA-1025]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899 [HA-1117]

■ జీతం: 10K-25K+ రూం Free, Hyd. Qul: 5th- any Degree. Urgent గా కావలెను. స్త్రీలు/ పురుషులు, Nurses, Caretaker కావలెను. ఫోన్ : 9000250893 [HA-92671]

■ హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పని॥కు రెసి॥ లేడీకేర్‌టేకర్స్, రెసి॥ వంటవారు (వ: 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036. [H-793538]

■ Hydలోని ప్రముఖ Software Company కొరకు B.Tech (2020/21/22) అభ్యర్థులు కావలెను. జీ: 25,000(Training తరువాత) అన్ని రకాల ఉద్యోగాలకు. సంప్ర: 82977 97197. [T-4100]

■ Tele Callers, కంప్యూటర్ ఆపరేటర్, రిసెప్షనిస్ట్, క్యాషియర్, Supervisorగా M/F కావలెను, జీతం: 8-20 వేలు, అన్ని రకాల ప్రైవేట్ ఉద్యోగాలకు సంప్ర:9000775715. [T-4101]

■ Corporate బ్యాంక్‌లలో పనిచేయుటకు Cashier, Clerks, Senior Officers (Sales), Attenders కావలెను. జీతం: 12,000-40,000 వరకు, 96425 06425. [T-4099]


■ మదనపల్లి Citi Hospital నందు పనిచే యుటకు Duty Doctor (BUMS, BAMS) నర్సులు కావలెను. ఉచిత వసతి సౌకర్యం కలదు. సంప్రదించండి సెల్: 9951093717, 08571-220130. [T-2141]

■ JOB VACANCY. Age 18 to 45, 10th to Any Degree, Office job 18,000 to 25,000, Work from home 15,000 to 18,000, ✆ 8712008071. [T-1108]

■ JOB VACANCY. Age 18 to 45, 10th to Any Degree, Office job 18,000 to 25,000, Work from home 15,000 to 18,000, ✆ 8465098086. [T-1089]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



సాక్షి
క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010224479
9010223797
9705898007